అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు: 7702866885, 9059324231



ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :112 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ మంగళవారం17 ఫిబ్రవరి 2026




## మహిళలకు మరోసారి భారీ కానుక ఇచ్చిన నితీశ్ కుమార్

2

## రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

వరి బోనస్ బకాయిలను విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం

పెండింగ్‌లో ఉన్న రూ.514.36 కోట్ల బోనస్ నిధులు విడుదల

ఇప్పటి వరకు రూ.1,939.58 కోట్ల బోనస్ నిధులు చెల్లింపు



## అంబటి రాంబాబు కస్టడీ, బెయిల్ పిటిషన్లపై తీర్పు రిజర్వ్

-సంక్రాంతి సంబరాల పేరుతో లక్కీడ్రా నిర్వహించిన కేసు

-అంబటికి బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరిన న్యాయవాది పొన్నవోలు

-పూర్తి స్థాయి విచారణ కోసం కస్టడీ అవసరమన్న పోలీసుల తరపు న్యాయవాది



2

# "గ్రేట్ వర్క్"

## ఏపీ ప్రభుత్వంపై బిల్ గేట్స్ ప్రశంసలు

-చంద్రబాబుతో కలిసి ఆర్టీజీఎస్ సెంటర్ ను సందర్శించిన బిల్ గేట్స్

-పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని దగ్గరుండి పరిశీలన

-అమరావతి నిర్మాణ వివరాలను తెలుసుకుని గ్రేట్ అంటూ ప్రశంస




2

గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ కమాండ్ సెంటర్ (=ు+ూ)ను సీఎం చంద్రబాబుతో కలిసి సందర్శించారు. ఆర్టీజీఎస్ సెంటర్‌లో ప్రభుత్వ పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని దగ్గరుండి పరిశీలించారు. డేటా లేక్, అవేర్ 2.0, వాట్సాప్ గవర్నెన్స్, సంజీవని ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం వంటి అంశాల గురించి బిల్ గేట్స్ కు చంద్రబాబు వివరించారు.ఈ సందర్భంగా బిల్ గేట్స్ మాట్లాడుతూ... డేటా లేక్ ద్వారా అన్ని శాఖలను అనుసంధానం చేయడం, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలను సులభతరం చేయడం చాలా బాగుందని ప్రశంసించారు.

## ఢిల్లీలో ప్రారంభమైన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'

ఢిల్లీలో ప్రారంభమైన ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026




2

దేశ రాజధాని ఢిల్లీ వేదికగా 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సులో 80కి పైగా దేశాల నేతలు, 500 మందికి పైగా గ్లోబల్ ఏఐ నిపుణులు, సీఈఓలు, పరిశోధకులు పాల్గొంటున్నారు. సమ్మిళిత వృద్ధి, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో కృత్రిమ మేధ (ఏఐ) పాత్రపై ఈ సదస్సులో ప్రధానంగా చర్చిస్తారు. గ్లోబల్ సౌత్‌లో ఈ స్థాయిలో ఏఐపై సదస్సు జరగడం ఇదే ప్రప్రథమం కావడం విశేషం.ఫిబ్రవరి 20 వరకు ఐదు రోజుల పాటు ఈ సదస్సు కొనసాగుతుంది. ఫిబ్రవరి 19న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభోపన్యాసం చేస్తారు. సమ్మిళిత, బాధ్యతాయుతమైన ఏఐపై భారత్ విజన్‌ను, ప్రపంచ దేశాల సహకారంపై ఆయన తన ప్రసంగంలో దిశానిర్దేశం చేయనున్నారు. ఈ సదస్సులో 20 దేశాల అధినేతలు, 60 మంది మంత్రులు, ఉప మంత్రులు పాల్గొంటున్నారు.

## ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తాం

1997లో తొలిసారి బిల్ గేట్స్‌ను కలిశానని వెల్లడి

అప్పుడు ఐటీ విజన్.. ఇప్పుడు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంపై చర్చించామని వివరణ

అమరావతి సచివాలయంలో నా విజన్‌ను ఆయనకు వివరించానన్న చంద్రబాబు



2

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, ప్రపంచ ప్రఖ్యాత దాతృత్వవేత్త బిల్ గేట్స్ సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. అమరావతిలోని సచివాలయంలో జరిగిన ఈ కీలక సమావేశంలో 'స్వర్ణాంధ్ర 2047' విజన్‌పై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు కూడా ఈ భేటీలో పాల్గొని, రాష్ట్ర ప్రాధాన్యతా రంగాలపై బిల్ గేట్స్‌కు వివరించారు.

## ఢిల్లీలో చార్లీ ఫాక్స్‌ట్రాట్ ఏవియేషన్ సర్వీసెస్‌ను ప్రారంభించిన నారా లోకేశ్

తన అట్లాంటా పర్యటనలో ఈ సంస్థ ఏర్పాటు ఆలోచన వచ్చినట్లు వెల్లడి

దేశ విమానయాన రంగానికి నైపుణ్యవంతులను అందించడమే లక్ష్యం

యువ పైలట్ క్యాడెట్లతో ముచ్చటించిన మంత్రి లోకేశ్



2

ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ దేశ రాజధాని ఢిల్లీలో 'చార్లీ ఫాక్స్‌ట్రాట్ ఏవియేషన్ సర్వీసెస్' అనే సంస్థను ప్రారంభించారు. సోమవారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్న ఆయన ఈ సంస్థ కార్యకలాపాలను లాంఛనంగా ప్రారంభించినట్లు తెలిపారు.

## ఏపీలో విలీనమైన 5 గ్రామాలను తిరిగివ్వాలి

సీఎం చంద్రబాబు ముందు తుమ్మల కీలక ప్రతిపాదనలు

సరిహద్దుల్లోని సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణపై కీలక చర్చలు

రెండు రాష్ట్రాల మధ్య సహకారంతో సమస్యలు పరిష్కరించుకోవాలని నిర్ణయం



2

తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న సరిహద్దు సమస్యల పరిష్కారం దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఉండవల్లిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమయ్యారు. ఈ భేటీలో రెండు రాష్ట్రాల మధ్య సమన్వయంతో పరిష్కరించుకోవాల్సిన పలు ముఖ్యమైన అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపాలని తుమ్మల చంద్రబాబుకు ప్రధానంగా విజ్ఞప్తి చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సమీపంలో ఉన్న యటపాక, కన్నాయిగూడెం, పిచుకలపాడు, పురుషోత్తపట్నం, గుండాల పంచాయతీలను తెలంగాణకు బదిలీ చేయాలని ఆయన కోరారు.

# ఢిల్లీలో ప్రారంభమైన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'

దేశ రాజధాని ఢిల్లీ వేదికగా 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సులో 80కి పైగా దేశాల నేతలు, 500 మందికి పైగా గ్లోబల్ ఏఐ నిపుణులు, సీఈఓలు, పరిశోధకులు పాల్గొంటున్నారు. సమ్మిళిత వృద్ధి, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో కృత్రిమ మేధ (ఏఐ) పాత్రపై ఈ సదస్సులో ప్రధానంగా చర్చిస్తారు. గ్లోబల్ సౌత్‌లో ఈ స్థాయిలో ఏఐపై సదస్సు జరగడం ఇదే ప్రప్రథమం కావడం విశేషం. ఫిబ్రవరి 20 వరకు ఐదు రోజుల పాటు ఈ సదస్సు కొనసాగుతుంది. ఫిబ్రవరి 19న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభోపన్యాసం చేస్తారు. సమ్మిళిత, బాధ్యతాయుతమైన ఏఐపై భారత్ విజన్‌ను, ప్రపంచ దేశాల సహకారంపై ఆయన తన ప్రసంగంలో దిశానిర్దేశం చేయనున్నారు. ఈ సదస్సులో 20 దేశాల అధినేతలు, 60 మంది మంత్రులు, ఉప మంత్రులు పాల్గొంటున్నారు.

ఈ సదస్సులో భాగంగా నిర్వహిస్తున్న 'ఏఐ ఫర్ ఆల్', 'ఏఐ బై హర్', 'యువ ఏఐ' పేర్లతో మూడు గ్లోబల్ ఇంపాక్ట్ ఛాలెంజ్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ ఛాలెంజ్‌లకు 60 దేశాల నుంచి 4,650కి పైగా అప్లికేషన్లు రావడం, బాధ్యతాయుత ఏఐ ఆవిష్కరణలలో భారత్ గ్లోబల్ హబ్‌గా ఎదుగుతోందనడానికి నిదర్శనంగా నిపుణులు పేర్కొంటున్నారు. వీటిలో ఫైనలిస్టులుగా ఎంపికైన 70 బృందాలు ఫిబ్రవరి 16, 17 తేదీల్లో భారత్ మండపం, సుష్మా స్వరాజ్ భవన్‌లలో తమ ఆవిష్కరణలను ప్రదర్శిస్తాయి.

ఇదే క్రమంలో, ఫిబ్రవరి 18న ఐఐటీ హైదరాబాద్ భాగస్వామ్యంతో 'ఏఐ, దాని ప్రభావం' అనే అంశంపై రీసెర్చ్ సింపోజియం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, ఎస్టోనియా అధ్యక్షుడు అలర్ కారిస్ హాజరవుతున్నారు. ఈ సింపోజియంలో ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాత ఏఐ మార్గదర్శకులు, పరిశోధనా సంస్థలు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకోవడం జరుగుతుంది.

# ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తాం

ఈ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా స్పందించారు. 1997లో తాను తొలిసారి బిల్ గేట్స్‌ను కలిసి ఐటీ రంగానికి సంబంధించిన తన విజన్‌ను పంచుకున్న విషయాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు.

"1997లో నేను తొలిసారి మిస్టర్ బిల్ గేట్స్‌ను కలిశాను. అప్పుడు ఆయనకు నా ఐటీ విజన్‌ను వివరించాను. ఆ రోజు ఒక టెక్నాలజీ ఎకోసిస్టమ్‌ను నిర్మించడంపై మా మధ్య మొదలైన సంభాషణ, ఇప్పుడు ఒక విస్తృత లక్ష్యంగా రూపాంతరం చెందింది. వినూత్న ఆవిష్కరణలను ఉపయోగించి పాలనలో మార్పులు తీసుకురావడం, ప్రజల జీవితాలను పెద్ద ఎత్తున మెరుగుపరచడమే ఆ లక్ష్యం.

ఈ రోజు అమరావతి సచివాలయంలో ఆయనతో మరోసారి భేటీ అయ్యాను. ఈ సందర్భంగా, నా స్వర్ణాంధ్ర 2047 విజన్‌ను ఆయన ముందు ఉంచాను. ఈ సమావేశంలో మా మంత్రులు, కార్యదర్శులు కూడా పాలుపంచుకుని ఆయనతో సంభాషించారు. మా ప్రభుత్వ ప్రాధాన్యతా రంగాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించాం. రాష్ట్ర ప్రజలకు సాధికారత కల్పించి, వారి జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ఏయే మార్గాల్లో పనిచేయవచ్చో అన్వేషించాం. ఆనాటి మా సంభాషణ నేటి మా విస్తృత లక్ష్యాలకు పునాది వేయడం సంతోషంగా ఉంది" అని చంద్రబాబు తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్తను అందించింది. వరి బోనస్ బకాయి నిధులను విడుదల చేసింది. పెండింగ్‌లో ఉన్న రూ.514.36 కోట్ల బోనస్ నిధులను విడుదల చేసింది. దీంతో 2.17 లక్షల రైతులకు ప్రయోజనం చేకూరనుంది. వరి రైతులకు సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ బోనస్ ద్వారా 2025-26లో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన రెండు లక్షల మందికి పైగా రైతులకు ప్రయోజనం కలగనుంది. వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చడం, సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం వరి క్వింటాల్‌పై రూ.500 బోనస్ ఇస్తున్న విషయం తెలిసిందే. కనీస మద్దతు ధరకు ఈ రూ.500 అదనం. బకాయిల చెల్లింపుతో రైతులకు ఆర్థిక ఉపశమనం లభిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

# మహిళలకు మరోసారి భారీ కానుక ఇచ్చిన నితీశ్ కుమార్

బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మహిళలకు శివరాత్రి కానుకను అందించారు. రాష్ట్రంలోని అర్హత కలిగిన మహిళల ఖాతాల్లో రూ.10 వేల చొప్పున నేరుగా జమ చేశారు. తమ ఖాతాల్లో డబ్బు జమ కావడంతో మహిళలు ఖుషీగా ఉన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా ఇలాగే మహిళల ఖాతాల్లో రూ.10 వేలు జమ చేశారు. ఆ డబ్బు ప్రభావంతో మహిళలు పెద్ద ఎత్తున ఓటు వేసి బీజేపీ-జేడీయూ కూటమికి భారీ మద్దతు తెలిపారు. ఫలితంగా ఎన్డీయే కూటమి 202 స్థానాలు కైవసం చేసుంది. నితీశ్ మరోసారి సీఎం అయ్యారు.ఇప్పుడు శివరాత్రి పండుగ సమయంలో మళ్లీ ఖాతాల్లో రూ.10 వేలు జమ కావడంతో మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మహిళల సంక్షేమం విషయంలో నితీశ్ ఎప్పుడూ ముందుంటారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.



# పులిమామిడి మమతను సన్మానించిన పి. ఎం. ఆర్ యువసేన నాయకులు

సదాశివ పేట)

సదాశివపేట పట్టణంలో జరిగిన సాధారణ ఎన్నికలలో 12 వ వార్డు నుండి పోటీచేసి గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ పులిమామిడి మమతను పి ఎం. ఆర్ యువసేన నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పులిమామిడి మమత మాట్లాడుతూ ఈ ఎన్నికలో ప్రతి ఒక్కరూ చాలా కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో రాగం అనిల్, గుణాకర్, ఆనంద్, అఖిల్, ఆంజనేయులు గౌడ్, మాలె శ్రీను, సుధాకర్, శివ, తాలెల్మ రాము,సోమ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మినుపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి జాతర

## -దర్శించుకున్న కురుమ సంఘం నాయకులు

పుల్కల్ (ప్రతినిధి)

పుల్కల్ మండలం మినుపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి జాతరకు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కురుమ సంఘం నాయకులు. అనంతరం తీర్థప్రసాదలు స్వీకరించి కురుమ సంఘం నాయకులు అనంతరం వారు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం అనవహితిగా జాతరను నిర్వహించడం అభినందనియం అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల్ కురుమ సంఘం అధ్యక్షులు పడమటి రమేష్,అందోల్ నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు ఇందూరి మోహన్ కోడూరు సర్పంచ్ మల్లేశం మినుపూర్ సర్పంచ్ పట్లోళ్ల లక్ష్మి , ఉప సర్పంచ్ గోరిళ్ల రమేష్ సుభాష్ రెడ్డి గుడి పూజారి దేవుని రాజు బాలరాజ్ లక్ష్మాన్ మనోజ్, సురేష్ దుర్గయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు ప్రారంభం చేసిన సర్పంచ్

నాగల్ గిద్ద న్యూస్)

నాగల్ గిద్ద మండల పరిధిలోని ఉటుపల్లి గ్రామంలో సి సి రోడ్డు పనులు పూజ చేసి ప్రారంభించిన గ్రామ సర్పంచ్ తిమ్మాపూర్ నాగమ్మ పండరి.సి సి రోడ్డు ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉత్తమ రక్తదాత అవార్డు గ్రహీత డాక్టర్ డి.ఓం ప్రకాష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల నాయకులు శశికాంత్ సుభాష్ పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ శివ రెడ్డి, వార్డ్ మెంబర్ రిజ్వాన జమీర్, బిక్కు సాబ్ మంగళ్ రమేష్ శ్రీకాంత్ రెడ్డి లక్ష్మణ్ సంజువ్ అనిల్ దేవిదాస్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జోగిపేట ఎస్సై పాండుగౌడ్‌కు స్వల్ప గాయాలు

చౌటకూర్ )

మండలంలోని సరాఫ్ పల్లి వద్ద సోమవారం తెల్లవారుజామున పోలీస్ వాహనాన్ని వెనుక నుండి డీసీఎం లారీ ఢీ కొట్టింది.ఈ ఘటనలో జోగిపేట ఎస్సై పాండుగౌడ్ కు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే అంబులెన్స్ లో సంగారెడ్డి పట్టణంలోని వెల్నెస్ హాస్పిటల్ కు తరలించి చికిత్స పొందుతున్నారు.జోగిపేట నుండి సంగారెడ్డి వైపు వెళుతుండగా అకోలా - నాందేడ్ జాతీయ రహదారి(నేషనల్ హైవే 161)పై అనుమాన స్పదంగా కనిపించిన ముగ్గురు వ్యక్తులను ప్రశ్నించేందుకు వాహనాన్ని ఆపిన సమయంలో ఈ ప్రమాదం జరిగిందని అన్నారు.ఈ ప్రమాదంలో పోలీసు వాహనం పూర్తిగా ధ్వంసమైంది.

# ఢిల్లీలో చార్లీ ఫాక్స్‌ట్రాట్ ఏవియేషన్ సర్వీసెస్‌ను ప్రారంభించిన నారా లోకేశ్

భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన రంగానికి ప్రపంచ స్థాయి నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను అందించడమే లక్ష్యంగా ఈ సంస్థను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.గతంలో తాను అమెరికాలోని అట్లాంటాలో పర్యటించినప్పుడు ఈ ఏవియేషన్ సర్వీసెస్ సంస్థ ఏర్పాటు ఆలోచన వచ్చిందని, అది ఇప్పుడు కార్యరూపం దాల్చిందని లోకేశ్ వివరించారు. దేశ ఏవియేషన్ రంగం ఎదుగుదలకు అవసరమైన ప్రతిభావంతులను అందించడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ ప్రారంభోత్సవం అనంతరం, ఢిల్లీ విమానాశ్రయం నేపథ్యంలో యువ పైలట్ క్యాడెట్లతో నిర్వహించిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో పాల్గొన్నట్లు లోకేశ్ తెలిపారు. యువ క్యాడెట్లతో ముచ్చటించడం భారత విమానయాన రంగ భవిష్యత్తుకు అద్దం పట్టిందని, వారితో సంభాషణ అద్భుతమైన అనుభూతినిచ్చిందని ఆయన తన సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కొత్త సంస్థ ద్వారా దేశ విమానయాన రంగానికి మరింత ఊతం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# మార్కండేశ్వర ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు



జహీరాబాద్, ఫిబ్రవరి 16)

మహాశివరాత్రి సందర్భంగా శ్రీ భక్త మార్కండేశ్వర మందిరంలో సోమవారం ఉదయం ఆలయ అర్చకులు వేణు భట్ ఆధ్వర్యంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్ దంపతుల ద్వారా ఏకాదశి రుద్రాభిషేకం నిర్వహించినారు. ఈ సందర్భంగా రాత్రి 12 గంటల నుండి లింగోద్భవ సమయంలో వేద బ్రాహ్మణోత్తములచే మహాన్యాస పూర్వక లఘు రుద్రాభిషేకం కార్యక్రమాలను గడ్డం సరిత,గోపాల్ దంపతులు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు పండాల్ ప్రభు, దండి విట్టల్ , ప్రణాళిక సంఘం సభ్యులు సోమచంద్రశేఖర్, సభ్యులు గద్దె వెంకటేశం, అప్పం శ్రీకాంత్ , అప్పం రమేష్, యెన్నం ప్రకాష్, యెన్నం రఘు,మేనేజర్ నీలిరాజేశ్ తదితరులు పాల్గొన్నారు

# "గ్రేట్ వర్క్"

అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్ సమాచారం సేకరించి వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్న తీరు, కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ద్వారా జీఎస్‌డీపీ పెరుగుదలను అంచనా వేస్తున్న విధానం కూడా గేట్స్‌ను ఆకట్టుకున్నాయి.ఆర్టీజీఎస్ లోని డిస్ ప్లే వాల్స్ పై ప్రెజెంటేషన్లను ఆయన పరిశీలించారు.ప్రాపర్టీ రికార్డుల భద్రత కోసం బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్ వంటి విధానాలు అమలు చేస్తున్న తీరును గేట్స్ ప్రశంసించారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు సేకరించి ప్రజలకు సలహాలు ఇస్తున్న విధానాన్ని "గ్రేట్" అని కొనియాడారు.అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్ లో సమాచారాన్ని సేకరించి, వేగంగా నిర్ణయాలను తీసుకుంటున్నట్టు బిల్ గేట్స్ కు చంద్రబాబు తెలిపారు. ప్రాపర్టీ రికార్డుల భద్రతకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని బిల్ గేట్స్ ప్రశ్నించగా... బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో రికార్డులను భద్రపరుస్తున్నామని, భూ రికార్డులపై క్యూఆర్ కోడ్ వంటి విధానాలతో పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు ఆయనకు వివరించారు. అమరావతి నిర్మాణ వివరాలను కూడా ఆసక్తిగా తెలుసుకున్న బిల్ గేట్స్ "గ్రేట్ వర్క్" అంటూ చంద్రబాబుకు అభినందనలు తెలిపారు.

# ఏపీలో విలీనమైన 5 గ్రామాలను తిరిగివ్వాలి

ఈ గ్రామాలు భౌగోళికంగా తెలంగాణ భూభాగంలో ఉన్నప్పటికీ, పరిపాలనపరంగా ఏపీలో ఉండటంతో అక్కడి గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తుమ్మల వివరించారు. జిల్లా కేంద్రాలకు వెళ్లాలంటే గంటల తరబడి ప్రయాణించాల్సి రావడం, అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల సమస్యలు, పరిపాలనాపరమైన ఇబ్బందులను ఆయన చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. భద్రాచలం రామాలయానికి చెందిన కొన్ని భూములు ఏపీ పరిధిలో ఉండటం వల్ల తలెత్తుతున్న సమస్యలను కూడా ప్రస్తావించారు.ఈ సమావేశంలో మరికొన్ని కీలక ప్రతిపాదనలను కూడా తుమ్మల సీఎం చంద్రబాబు ముందుంచారు. తిరుమలలో తెలంగాణ భక్తుల సౌకర్యార్థం యాత్రికుల భవనం నిర్మించడానికి 5 ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు. అలాగే, ఖమ్మం జిల్లాలో టీటీడీ ఆలయ నిర్మాణానికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు, ఖమ్మం జిల్లాలోని పెద్దవాగు ప్రాజెక్టు శాశ్వత మరమ్మతుల అంశాన్ని కూడా చర్చించారు. ఈ ప్రాజెక్టు కింద 85 శాతం ఆయకట్టు ఏపీలోనే ఉన్నందున, మరమ్మతుల కోసం అయ్యే రూ.92.20 కోట్ల ఖర్చును 85:15 నిష్పత్తిలో భరించేందుకు అంగీకరించాలని సూచించారు.ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తుమ్మల ఆయనతో భేటీ కావడం ఇదే తొలిసారి. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వంలో చంద్రబాబు కీలక పాత్ర పోషిస్తున్నందున, ఆయన చొరవ తీసుకుంటే దశాబ్దాలుగా ఉన్న ఈ సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.

# అంబటి రాంబాబు కస్టడీ, బెయిల్ పిటిషన్లపై తీర్పు రిజర్వ్

మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌తో పాటు పోలీస్ కస్టడీ కోరుతూ దాఖలైన పిటిషన్లపై గుంటూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును 18వ తేదీకి రిజర్వ్ చేసింది. ఈ కేసు 2023 సంక్రాంతి సంబరాల పేరుతో నిర్వహించిన లక్కీ డ్రా వ్యవహారానికి సంబంధించినది. అంబటి రాంబాబు తరఫున పొన్నవోలు సుధాకరరెడ్డి వాదనలు వినిపించారు. తీవ్ర నేరాలు, జీవితఖైదు శిక్షలు పడే కేసుల్లోనే బెయిల్ నిరాకరించాలని ఈ సందర్భంగా పొన్నవోలు అన్నారు. ఏడేళ్లలోపు శిక్ష పడే కేసుల్లో రిమాండ్ అవసరం లేదని చెప్పారు. ఈ కేసులో రెండేళ్లలోపు శిక్ష విధించే సెక్షన్లు మాత్రమే ఉన్నాయి కాబట్టి కస్టడీ అవసరం లేదని... బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు.పోలీసుల తరఫున న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ... అంబటి రాంబాబు లాటరీ పేరుతో డబ్బులు వసూలు చేసి మోసం చేశారని... పూర్తి స్థాయి విచారణ కోసం పోలీస్ కస్టడీ అవసరమని కోర్టును కోరారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి బెయిల్, పోలీస్ కస్టడీ పిటిషన్లపై తీర్పును రిజర్వ్ చేశారు. ఈ కేసులో కోర్టు ఏ నిర్ణయం తీసుకుంటుందన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

# సమగ్రాభివృద్ధికి దారితీసే బడ్జెట్

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హర్షం

విజేత జీలుగుమిల్లి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం జీలుగుమిల్లి మండలంలోని గడ్డమనగు గార్డెన్స్ జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల ఆశయాలను ప్రతిబింబించిందని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని అన్నారు.

అసెంబ్లీలో సంబంధిత శాఖ మంత్రి పయ్యావుల కేశవలు బడ్జెట్‌ను సమగ్రంగా ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు.

బడ్జెట్ ప్రధాన అంశాలు :

9 విద్య & నైపుణ్యాభివృద్ధి
ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల మెరుగుదల
ఉన్నత విద్యలో సీట్ల పెంపు
పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ సెంటర్లు
డిజిటల్ లెర్నింగ్ సదుపాయాల విస్తరణ
9 వైద్య రంగం
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అప్‌గ్రేడ్
జిల్లా ఆసుపత్రుల్లో ప్రత్యేక వైద్య విభాగాలు
పేదలకు ఉచిత వైద్య సేవల విస్తరణ
వైద్య సిబ్బంది నియామకాలు
9 వ్యవసాయం & సాగునీరు
రైతులకు పంట మద్దతు ధర బలోపేతం
సాగునీటి ప్రాజెక్టులకు అధిక నిధులు
డ్రిప్ & స్ప్రింక్లర్ పద్ధతులకు సబ్సిడీలు
గోదాముల నిర్మాణం, కోల్డ్ స్టోరేజ్ సదుపాయాలు
9 పోలవరం ప్రాజెక్టు
నిర్మాణ వేగవంతానికి ప్రత్యేక నిధులు
పునరావాస & పునరావస్థాపనకు కేటాయింపులు
ఏజెన్సీ ప్రాంతాల మౌలిక సదుపాయాల అభివృద్ధి
9 రాజధాని & పట్టణాభివృద్ధి
రాజధాని మౌలిక వసతుల అభివృద్ధి
స్మార్ట్ సిటీ ప్రాజెక్టులకు నిధులు
పట్టణాల్లో డ్రైనేజీ, తాగునీటి పథకాలు
9 గిరిజన & సామాజిక సంక్షేమం
గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, విద్య, వైద్య సదుపాయాలు
ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రత్యేక పథకాలు
మహిళా సాధికారతకు ఆర్థిక సహాయం
స్వయం ఉపాధి గ్రూపులకు ప్రోత్సాహం
9 యువత & ఉపాధి
స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు
స్టార్టప్‌లకు ఆర్థిక ప్రోత్సాహం
పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహకాలు
ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
9 మౌలిక సదుపాయాలు
గ్రామీణ రహదారుల నిర్మాణం
తాగునీటి పథకాలు



గృహ నిర్మాణ పథకాలు
విద్యుత్ సరఫరా ద్వారా

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ పెట్టుబడులను ఆకర్షించే విధంగా ఈ బడ్జెట్ రూపుదిద్దుకుందని ఎమ్మెల్యే వివరించారు.

పోలవరం నియోజకవర్గ ప్రజల తరపున రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, కొయ్యలగూడెం మండల అధ్యక్షుడు తోట రవి, మాదేపల్లి శ్రీనివాస్, నాలి శ్రీనివాస్,నూకల శ్రీనివాస్,శివకుమార్, వంశీ మరియు ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు



# ప్రకృతి సాగు ఉత్పత్తులే ఆరోగ్యానికి మూలం

విజేత,ప్యాపిలి:
స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో సోమవారం యమ్.యమ్.టి.యల్ భీమేష్, యంటి చిన్న పుల్లయ్య ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసిన ఆకుకూరలు మరియు కూరగాయల స్టాల్ ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా రైతులు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది స్వయంగా పండించిన తాజా ఆకుకూరలు, కూరగాయలను ప్రజలకు అందుబాటులో ఉంచారు.కార్యక్రమానికి హాజరైన తహసిల్దార్ భారతి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానాలతో సాగు చేసిన పంటలు తక్కువ ఖర్చుతో పాటు భూసారాన్ని కాపాడుతూ పర్యావరణ సమతుల్యతను నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. రసాయన రహిత సాగు విధానాలు రైతులకు ఆర్థికంగా లాభదాయకంగా ఉండటమే కాకుండా, వినియోగదారులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తాయని ఆమె పేర్కొన్నారు.ప్రకృతి వ్యవసాయం రైతుకు మాత్రమే కాదు, సమాజానికి కూడా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అందించే సమగ్ర వ్యవస్థ అని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గార్లదిన్నె మరియు రాచెర్ల యూనిట్ ఇన్‌చార్జీలు పి.రంగడు, రవికుమార్ (ఈడిపి), ఐసీఆర్పీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ లో కర్నూలు జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగింది

### రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా. సిపిఎం. పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన

### సిపిఎం .మంత్రాలయం మండల కార్యదర్శి. హెచ్ . జయరాజ. పెద్దకడబూరు మండల కార్యదర్శి.ఈ. తిక్కన్న

విజేత మంత్రాలయం:
రాష్ట్ర బడ్జెట్లో కర్నూలు జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మంత్రాలయం మండలంలో అంబేద్కర్ సర్కిల్ నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం పార్టీ పెద్దకడబూరు మండల కార్యదర్శి ఈ తిక్కన సిపిఎం పార్టీ మంత్రాలయం మండల కార్యదర్శి హెచ్ జయరాజులు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో కర్నూలు జిల్లాకు ఒక్క నయా పైసా కూడా కేటాయించకపోవడం బాధాకరమైన విషయం కర్నూలు జిల్లా అభివృద్ధి కోసం పదివేల కోట్లు కేటాయించాలని పులికనుమ ప్రాజెక్టును ఎత్తు పెంచాలని గురు రాఘవేంద్ర ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోవడం బాధాకరమైన విషయం అట్లాగే మంత్రాలయం మండలంలో ప్రజలు వలసలు పోకుండా ఉపాధి పనులు ప్రారంభించాలని జిల్లాలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం పరిశ్రమల కోసం నిధులు కేటాయించాలి కర్నూలు జిల్లాకు మళ్లీ మొండి చేయి చూపిన రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి రాయలసీమ అయినా కర్నూలు జిల్లాకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని సిపిఎం పార్టీగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ




కార్యక్రమంలో పాల్గొన్నవారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శీన సిపిఎం కార్యకర్తలు టి ప్రాణేష్ టి లక్ష్మన్న ఎం రాజు తదితరులు పాల్గొన్నారు

# చట్నీహళ్లిలో బీర లింగేశ్వర దేవర సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ₹25,000 బహుమతులు అందజేసిన మాధవరం టిడిపి యువ నాయకులు ఎన్ రాజారెడ్డి

విజేత మంత్రాలయం:
మంత్రాలయం మండలం చట్నీహళ్లి గ్రామంలో బీరలింగశ్వర దేవర సందర్బంగా క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహిస్తూ ముందడుగు వేసిన మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణ రెడ్డి . తనయులు యువ నాయకులు ఎన్.రాజారెడ్డి . గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన జట్టుకు మొదటి బహుమతిగా ₹25,000 నగదు ప్రోత్సాహకంగా అందజేశారు.యువనాయకుడు మాట్లాడుతూ మన యువతలో క్రీడా అభిరుచి పెంపొందించాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా మన ఇంచార్జి ఎన్. రాఘవేంద్ర



రెడ్డి ,సొసైటీ చైర్మన్ రామకృష్ణ రెడ్డి ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమం లో సొసైటీ డైరెక్టర్ చేపల నాగేష్, సీనియర్ నాయకుడు మేకల మల్లేష్, పెద్దలక్ష్మయ్య, డిలర్ గోపాల్, విద్యాకమిటి చైర్మన్ పరమేష్, గ్రామ అధ్యక్షులు నరసింహులు, వీరేష్, రామ్మూర్తి, రామాంజులు,హనుమయ్య, రామకృష్ణ, నాగరాజు, వెంకట్రామా గౌడ్, హనుమంతు, జయరాముడు, గ్రామ పెద్దలు, క్రీడా యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రంజాన్ మాసం ఏర్పాట్లపై ముస్లిం సోదరులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

విజేత ఎమ్మిగనూరు:
ఎమ్మిగనూరు మున్సిపాలిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్. బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి ముస్లిం సమాజ ప్రతినిధులు, మసీదు కమిటీ సభ్యులు మరియు వివిధ శాఖల అధికారులతో కలిసి రంజాన్ మాసం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి. మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు నిర్వహించే ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ప్రధానంగా అధికారులకు ఇచ్చిన ఆదేశాలు:
మసీదుల పరిసరాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం



ప్రార్థన సమయాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవడం
చట్టం మరియు శాంతి భద్రతలను కట్టుదిట్టంగా అమలు చేయడం
తాగునీరు మరియు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించడం



రాత్రి సమయంలో తగిన లైటింగ్ ఏర్పాట్లు చేయడం
పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా మరియు ఆధ్యాత్మిక వాతావరణంలో జరగాలని, ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# జీలుగుమిల్లి మండలం చంద్రమ్మ కాలనీ లో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పోలవరం ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ



విజేత జీలుగుమిల్లి
సోమవారం ఉదయం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, అక్కడ అందిస్తున్న సేవలపై సమగ్రంగా పరిశీలించారు.

చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలకు అందుతున్న సేవలు, హాజరు నమోదులు, స్టాక్ రిజిస్టర్లు, మౌలిక సదుపాయాల పరిస్థితిని స్వయంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా చిన్నారులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. అందిస్తున్న భోజన నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, పిల్లల ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. గర్భిణీలు, బాలింతలు సమయానికి పోషకాహారం తీసుకోవడం అత్యంత అవసరమని తెలియజేశారు.కేంద్రంలో తాగునీరు, శుభ్రత, మరుగుదొడ్లు, వంటగది నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన మరమ్మత్తులు, సామగ్రి కొరత ఉంటే వెంటనే నివేదించాలని తెలిపారు.ప్రభుత్వం చిన్నారుల పోషణ, మహిళల ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉందని, అంగన్వాడీ కేంద్రాలు గ్రామ స్థాయిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి కేంద్రం సమర్థవంతంగా పనిచేసేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# వాళీశ్వర స్వామి ఆలయం వద్ద వైద్య శిబిరం

రామసముద్రం ఫిబ్రవరి 16 విజేత మహా శివరాత్రి పర్వదినాన్నిపురస్కరించుకకుని మండల కేంద్రం పి హెచ్ సి డాక్టర్ ప్రత్యూష ఆధ్వర్యంలో ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, పంచాయతీ సెక్రటరీ పర్యవేక్షణ లో వాళీశ్వర స్వామి ఆలయ సమీపంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. కొండ పైన, కొండదిగువన రెండు యాత్రికుల కోసం వైద్య సేవలు అందుబాటులో ఉంచారు. ఈ శిబిరాన్ని మండల పి హెచ్ సి ఆరోగ్య శాఖ అధికారులు, ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, పంచాయతీ సెక్రటరీ సాకమ్మ ఆకస్మికం గా తనిఖీ చేశారు, ఎంపిడిఓ వైద్య సిబ్బంది తో మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అత్యవసర వైద్య సేవలు సిద్ధంగా ఉంచాలని సిబ్బంది అందరూ సేవాబావంతో వ్యవహరించాలని ఆయన సూచించారు. శిభిరం సందర్భంగా కొండ ఎక్కుతూ కళ్ళు తిరుగుతూ ఉంటే వైద్య సిబ్బంది హుటాహుటిన కొండ మధ్య బాగాన 65 సంవత్సరాల మహిళని వైద్య శిభిరానికి తీసుకువచ్చి బి పి, సుఘర్ వైద్య పరీక్షలు చేసి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ తాపించి విశ్రాంతి కలిపించారు. ఈ మహిళను కాపాడిన వైద్య సిబ్బందిని అభినందనలు తెలిపారు. ఈ వైద్య శిభిరంలో పాల్గొన్న ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి సాకమ్మ, సి హెచ్ ఓ అనిత, మహిళా పోలీస్ మాధురి, ఏ ఎన్ ఎం నసీమ్ తాజ్, దీప, ఆశావర్కర్స్ సరస్వతి, పద్మవతి, దుర్గా మాధవి, ఈ ఎన్ ఏ మసూద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు



# ఆడబిడ్డ నిధి అందని ద్రాక్షేనా..?

## ఎన్నికల హామీపై మహిళలు ఎదురుచూపులు...

విజేత,ప్యాపిలి:
ఎన్నికల ముందు మహిళలకు పెద్ద ఎత్తున హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటుతున్నా "ఆడబిడ్డ నిధి" అమలుపై మౌనం వీడకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. సూపర్ సిక్స్‌లో కీలక హామీగా ప్రకటించిన ఈ పథకం ఇప్పుడు కాగితాలకే పరిమితమైందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ప్రతి కుటుంబంలో 18 నుంచి 59 ఏళ్ల మధ్య ఉన్న మహిళలకు నెలకు ₹1500 ఇస్తామని ఎన్నికల సమయంలో ఘనంగా ప్రకటించారు. మహిళా సాధికారతకు ఇది మైలురాయిగా నిలుస్తుందని చెప్పిన నేతలు, ఇప్పుడు ఆ దిశగా ఒక్క అడుగు కూడా వేయకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అమలు తేదీపై స్పష్టత లేకపోవడం, అర్హత ప్రమాణాలపై మార్గదర్శకాలు లేకపోవడం మహిళల్లో అసంతృప్తిని మరింత పెంచుతోంది.
ఇక గతంలో వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన చేయూత పథకం ద్వారా 4059 ఏళ్ల మహిళలకు ఆర్థిక సాయం అందించగా, ఇప్పుడు దానికంటే విస్తృతంగా హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఖర్చుల భారం చూసి వెనకడుగు వేస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. లబ్ధిదారుల సంఖ్య మూడు రెట్లు ఎక్కువగా ఉండటంతో ఆర్థిక ఇబ్బందులు కారణమని చెప్పుకుంటున్నా, ఎన్నికల ముందు ఈ లెక్కలు తెలియవా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.
మహిళల ఓట్లతో అధికారంలోకి వచ్చి, అదే మహిళల ఆశలను వాయిదా వేయడం రాజకీయ నైతికతకే ప్రశ్నార్థకంగా మారింది. హామీలను అమలు చేయలేకపోతే స్పష్టంగా ప్రకటించాలి గానీ, కాలయాపన చేస్తూ ప్రజలను అనిశ్చితిలో ఉంచడం సరైంది కాదని మహిళాలు మండిపడుతున్నారు.
ఆడబిడ్డ నిధి నిజంగా అమలవుతుందా? లేక ఎన్నికల వాగ్దానాల జాబితాలో మరో పేరుగా మిగిలిపోతుందా? అనే సందేహం రోజురోజుకీ బలపడుతోంది



## వాళీశ్వర స్వామి ఆలయం వద్ద టిడిపి నాయకులు పాలకోట తిమ్మప్ప అన్న దాన కార్యక్రమం

రామసముద్రం పిబ్రవరి 16 విజేత
రామసముద్రం మండలం లోని ఆర్ నడింపల్లె గ్రామ పంచాయతీ బల్లసముద్రం గ్రామ సమీపంలో కొండ పై కొలువైన వాళీశ్వర ఆలయం వద్ద నడింపల్లె గ్రామ పంచాయతీ జంగాల పల్లె గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పాల కోట తిమ్మప్ప, ఎల్లమ్మ దంపతులు ఆలయం వద్ద సోమవారం అన్న దానం నిర్వహించారు. అన్న దాన కార్యక్రమానికి మండల టిడిపి పార్టీ అధ్యక్షులు విజయకుమార్ గౌడ్, రెడ్డివారి ప్రదీప్ రెడ్డి అన్న దాన కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా పాల్గొని భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నాయకులు పాలకోట తిమ్మప్ప మాట్లాడుతూ బల్లసముద్రం కొండపై కొలువైన మాకుల దైవం వాళీశ్వర స్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి పురస్కరించుకొని క్షేత్రానికి వచ్చే భక్తులకు అన్న దానం నిర్వహించడం ఆనయితీగా వస్తుందని ప్రతి సంవత్సరం మహా శివరాత్రి జరిగిన రెండవరోజు లేక మూడవ రోజు ఉచితంగా అన్న దానం నిర్వహిస్తున్నామని గత 21ఏళ్ల నుంచి ఆలయం వద్ద భక్తులకు ఉచితంగా అన్న దానం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ అన్న దానకార్యక్రమంలో పాల్గొన్నా విజయ కుమార్ గౌడ్, రెడ్డివారి ప్రదీప్ రెడ్డి, లోకేష్, అన్సర్ బాషా, మధుకర్ రెడ్డి,శ్రీనాథ్ రెడ్డి, రెడ్డి శేఖర్, విశ్వనాధ రెడ్డి ఎల్, శివ,గుంతలపేటశంకర, ఐ టిడిపి అశోక్,పాలకోట తిమ్మప్ప కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# వెట్టి విమోచన వారోత్సవ ప్రచారం విజయవంతం

విజేత దేవరపల్లి
వెట్టి విమోచన కూటమి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుంచి 15 వరకు నిర్వహించిన వారంరోజుల అవగాహన ప్రచార కార్యక్రమం తూర్పు గోదావరి జిల్లాలో విజయవంతంగా ముగిసింది. బాండెడ్ లేబర్ సిస్టమ్ (అబాలిషన్) చట్టం, 1976 అమలుకు 50 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.
బాండెడ్ లేబర్ సిస్టమ్ అబాలిషన్ డే సందర్భంగా ప్రారంభమైన ఈ ప్రచారం బానిస కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన పెంపు, నిరోధక చర్యలు బలోపేతం మరియు అమలు వ్యవస్థల పటిష్టత లక్ష్యంగా నిర్వహించబడింది.
ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో పోస్టర్ విడుదల, ప్రజా ర్యాలీలు, అవగాహన ప్రదర్శనలు, బానిస కార్మిక వ్యతిరేక జింగిల్స్‌తో ఆటో ప్రచారం, ప్రమాదానికి లోనైన ప్రాంతాల సందర్శనలు, గ్రామస్థాయి అవగాహన సమావేశాలు, శాఖల అధికారుల సెన్సిటైజేషన్ సమావేశాలు, పాఠశాల స్థాయి పోటీలు, యువత భాగస్వామ్య కార్యక్రమాలు నిర్వహించారు.
భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, 23లు వ్యక్తిగత స్వేచ్ఛను హామీ ఇస్తున్నప్పటికీ బానిస కార్మిక వ్యవస్థ గోప్యంగా కొనసాగుతుండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఈ సామాజిక దురాచార నిర్మూలనకు సమిష్టి కృషి అవసరమని పునరుద్ఘాటించారు.
ఈ కార్యక్రమాలకు సహకరించిన జిల్లా పరిపాలన, వివిధ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, పాఠశాలలు, సమాజ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ, గౌరవం, న్యాయం కల్పించేందుకు కట్టుబడి పనిచేస్తామని వెట్టి విమోచన కూటమి జిల్లా కౌన్సిల్ కన్వీనర్ విజయనిర్మల పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## రాజకీయం కన్నా.. రాజయోగం మిన్న

### ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
రాజకీయ అధికారం కంటే సమాజాన్ని సన్మార్గంలో నడిపే రాజయోగం గొప్పదని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా స్థానిక బ్రహ్మకుమారిస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో జరిగిన 90 మూర్తి శివ జయంతి ఆధ్యాత్మిక మహాసభలు 3 వ రోజు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.11 అడుగుల పుష్ప లింగ దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తాను పదిమందికి సహాయం చేసే స్థితికి ఎదిగానంటే అందుకు కారణం భగవంతుడి ఆశీర్వాదమేనని అన్నారు.



సంకల్పం గొప్పగా ఉంటే జీవితం కూడా గొప్పగా ఉంటుందన్నారు. ఎంత సంపాదించాం అనేదానికంటే ఎంతమందికి మంచి చేయగలిగామనేది ప్రతి ఒక్కరు ఆలోచించుకోవాలన్నారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పబలం ఉంటే ఏదైనా సాధించవచ్చని చెప్పారు. రాజస్థాన్లో బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో నడిచే శాంతి వనంలో 25వేల మందికి ఆహారపానియాలను పంపిణీ చేయడం అపూర్వ విషయం అన్నారు. వారి సంకల్పబలమే అందుకు కారణమన్నారు. కోపతాపాలకు దూరంగా ఉండి మనశ్శాంతితో జీవిస్తే రోగాల భయం ఉండదన్నారు. ఈశ్వరీయ విద్యాలయంలో ఎందరో మహామహులు రాజయోగం లో శిక్షణ ఇస్తార న్నారు. ప్రతి ఒక్కరు శిక్షణ పొంది జీవితాన్ని మెరుగుపరుచుకోవాల్లని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో శ్రీకృష్ణ చైతన్యానంద భారతి స్వామి, ఈతకోట తాతాజీ, బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా బ్రహ్మకుమారీస్ 90వ శివరాత్రి మహోత్సవం

## ప్రజలంతా ఐక్యమత్యంతో ఉండాలి-మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు

విజత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:స్థానిక బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 90వ మహా శివరాత్రి మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన 11 అడుగుల భారీ పుష్ప శివలింగం భక్తులకు కనువిందు చేసింది. వేల సంఖ్యలో తరలివచ్చిన భక్తులు ఈ దివ్య శివలింగాన్ని దర్శించుకుని పులకించిపోయారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజంలో కులాలు, మతాలు వేరైనా మానవత్వం ఒక్కటేనని, దైవం ఒక్కడేనని అన్నారు. మనసును నిర్మలంగా ఉంచుకున్నప్పుడే మనిషి స్వేచ్ఛగా, ప్రశాంతంగా జీవించగలడని అభిప్రాయపడ్డా రు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే విషయంలోను పర్యావరణ పరిరక్షణలో బ్రహ్మకుమారీస్ సంస్థ తన వంతు సామాజిక బాధ్యతగా సహకరించాలని కోరారు.
బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు మాట్లాడుతూ 90 ఏళు ్లగా సంస్థ అందిస్తున్న సేవలను వివరించారు. ఈ ఉత్సవ నిర్వహణకు సంస్థ కార్యక్రమాలకు మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు అందిస్తున్న తోడ్పాటుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, సంస్థ సభ్యులు మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు



## నేడు మంగళగిరిలో ఎయిమ్స్ రెండవ స్నాతకోత్సవం.

### -16 ఎఅస్త్రశ్రీ 6 స్నాతకోత్సవ వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు




విజేత-మంగళగిరి
మంగళగిరిలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) రెండవ స్నాతకోత్సవం ఈనెల 17వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఎయిమ్స్ ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ (డాక్టర్) అహంతేమ్ సింగ్ తెలిపారు. సోమవారం అడ్మినిస్ట్రేషన్ బ్లాక్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు.ఈ స్నాతకోత్సవ కార్యక్రమానికి కేంద్ర ఆరోగ్య & కుటుంబ సంక్షేమం, రసాయనాలు & ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్, ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ గౌరవ అతిథిగా పాల్గొంటారని చెప్పారు.సంస్థ అధ్యక్షుడు మేజర్ జనరల్ (డాక్టర్) తపన్ కుమార్ సాహా అధ్యక్షతన కార్యక్రమం జరుగనుంది. ఈ సందర్భంగా 49 మంది ఎంబిబిఎస్ పట్టభద్రులకు, 5 మంది ఎండి/ఎంఎస్ పట్టభద్రులకు, 4 మంది పోస్ట్-డాక్టోరల్ సర్టిఫికేట్ కోర్సు (పిడిసిసి) విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేయనున్నారు.కార్యక్రమానికి సంబంధించి కాన్వొకేషన్ బ్రోచర్‌ను డైరెక్టర్ ఆవిష్కరించారు. వైద్య విద్యలో నాణ్యతా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే దిశగా ఎయిమ్స్ మంగళగిరి కృషి కొనసాగుతోందని ఈ సందర్భంగా తెలిపారు.

# ప్రజాకర్షణలో మోడీ తర్వాత జగనే

### -వైసీపీ ఇన్చార్జి వడ్డి రఘురామ్ నాయుడు

విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: భారతదేశంలో అత్యధిక ప్రజాధరణ కలిగిన నాయకుల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి అని తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వడ్డి రఘురామ్ నాయుడు అన్నారు. పట్టణంలోని సవిత్రుపేటలో పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. దేశవ్యాప్తంగా అత్యధిక ప్రజాకర్షణ కలిగిన నాయకులు ఎవరు అనే అంశంపై జరిగిన సర్వేలో ప్రధాని మోడీ తర్వాత మాజీ సీఎం జగనే ఉన్నారన్నా రు. అంతటి ప్రజాకర్షణ కలిగిన నాయకుడు జగన్ ను ఉద్దేశించి ఇక్కడి కూటమి నాయకులు ఏక వచనంతో మాట్లాడడం తగదన్నారు. రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి కుమారుడిగా, ఒకసారి తానే స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసిన జగన్మోహన్ రెడ్డిని మర్యాదతో మాట్లాడవలసిన అవసరం ఉందన్నారు. ఇకమీదట కూటమి నాయకులు తీరు మార్చుకోకపోతే తీవ్ర పరిణా మాలు ఉంటాయని హెచ్చరించారు. నియోజకవర్గంలో తాను ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించాక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి ప్రజల్లో ఆదరణ పెరగడంతో పాటు, పార్టీ దూకుడు పెంచడంతో కూటమిలో గుబులు పుడుతోంది అన్నారు. కూటమిలో అసంతృప్తిగా ఉన్న నాయకులు వైసిపి వైపు రావడానికి మొగ్గు చూపిస్తున్నారన్నారు. అంతే కాకుండా తాను ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించడానికి ముందు ఇక్కడ నియోజకవర్గ వైసిపి నాయకత్వ తీరుపై విసుగు చెంది జనసేన తదితర కూటమి పార్టీలలో చేరిన వారు తాను ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించడంతో తిరిగి వైసీపీలోకి రావడానికి ఆసక్తి చూపిస్తున్నారన్నారు. వారంతా తిరిగి మళ్లీ ఎక్కడ వైసీపీ లోకి వెళ్లిపోతారనే ఆందోళనతో కూటమి నాయకత్వం ప్రతిరోజు వారితో




మాట్లాడుతూ ఎంతో గౌరవం ఇస్తుందన్నారు. గతంలో తమ పార్టీలో ఉన్నవారు ఇప్పుడు అక్కడ ఉన్నప్పటికీ వారికి అంతటి గౌరవం లభించడం ఒకరకంగా ప్రస్తుత వైసిపి నియోజకవర్గ నాయకత్వం గొప్పతనంగానే తాము భావిస్తున్నామన్నారు. రాజకీయాలలో నైతిక విలువలు లేకపోతే ప్రజల నుంచి చీత్కారాలు ఎదుర్కొక తప్పదు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత రోజురోజుకీ పెరుగుతుందన్నారు. ఇప్పటికే ఉత్తరాంధ్రలో కూటమికి ఆదరణ తగ్గినట్లు సర్వేలలో వెల్లడి అవుతుందన్నారు. అలాగే రాయలసీమ ప్రాంతంలోను కూటమి బలహీనపడి వైసిపి బలపడుతున్న సంకేతాలు బలంగా వస్తున్నాయన్నారు. ఇటీవల స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ ప్రాంత ప్రజా ప్రతినిధులతో జరిపిన సమీక్షలో రాయలసీమలో బలపడవలసిన అవసరం ఉందని చెప్పడమే దీనికి తార్కానమన్నారు. అలాగే కోస్తా ఆంధ్ర లోను కూటమికి ఆదరణ క్రమేపీ తగ్గుతుంది అన్నారు. మొత్తం మీద రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వానికి రెండేళ్లు తిరగకుండానే ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి మరోసారి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని వైసిపి తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వడ్డి రఘురామ్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో పెంటపాడు జెడ్పీటీసీ వరలక్ష్మి, ఎంపీపీ పి.శేషులత, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు, ఏపీ స్టేట్ వెలమ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గొర్రెల శ్రీనివాస్, వైసీపీ సీనియర్ నాయకులు మాకరాజు సతీష్ పాల్గొన్నారు.

# భవననిర్మాణ కార్మికుల ఆరోగ్యానికి ప్రాధాన్యం

## - బోర్డు చైర్మన్ వలవల బాబ్జీ



విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: భవన నిర్మాణ కార్మికుల ఆరోగ్య సంరక్షణకు , కార్మిక కుటుంబాలలోని పిల్లల నైపుణ్యాల పెంపుదలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నదని ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జీ ) వెల్లడించారు. తాడేపల్లిగూడెం
ఏరియా తాపీ, వడ్రంగి, సెంటరింగ్, రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) కు ఇటీవల ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం వలవల మల్లికార్జునరావు ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.
ఈ సందర్భంగా వలవల మల్లికార్జునరావు (బాబ్జీ) మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించడమే అందుకు నిదర్శనమని అన్నారు. గత ఐదేళ్లుగా మూతపడిపోయిన వెల్ఫేర్ బోర్డును తిరిగి పని చేయించడం పైనే తాము దృష్టి పెట్టామన్నారు. తాను వెల్ఫేర్ బోర్డు చైర్మన్ గా బాధ్యతలు చేపట్టాక నాలుగైదు సార్లు బోర్డు సమావేశాలు నిర్వహించమన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో జరిగిన సమీక్షా సమావేశంలో కార్మిక సంక్షేమానికి అవసరమైన ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు నైపుణ్యాలు పెంచడం ద్వారా వారికి అధిక ఆదాయాలు వచ్చేటట్లు చూడాలని ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారని తెలిపారు. వెల్ఫేర్ బోర్డును క్రియాశీలం చేయాలని, పాత పథకాల అమలుతో పాటు కొన్ని కొత్త పథకాలను కూడా ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారని చెప్పారు.
పెళ్లికానుక , ప్రసూతి సహాయం, కార్మికుని సహజ మరణం సందర్భంగా కుటుంబానికి ఇచ్చే ఆర్థిక సహాయం, అంత్యక్రియల ఖర్చుల చెల్లింపు వంటి పథకాలను కొనసాగించడానికి నిర్ణయం తీసుకున్నామన్నారు.
నిరంతరం దుమ్ము ధూళిలో పనిచేసే కార్మికుల ఆరోగ్య సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారన్నారు. అందులో భాగంగా భవననిర్మాణ కార్మికులలో నలభై సంవత్సరాల వయసు నిండిన కార్మికులు అందరికీ ఆరోగ్యపరీక్షలు చేయిస్తామని, అవసరమైన వైద్య సేవలను వారికి ఖర్చు లేకుండా అందించేందుకు నిర్ణయించామ ని తెలిపారు. ముఖ్యమంత్రి ఇచ్చిన సూచన మేరకు కార్మిక కుటుంబాలలోని పిల్లల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా వారి ఉన్నత చదువులకు, శిక్షణలకు వెల్ఫేర్ బోర్డు ద్వారా తోడ్పాటు అందించే పథకం త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఐదు ప్రధాన నగరాల్లో భవన నిర్మాణ కార్మికుల కోసం రెస్ట్ రూమ్ భవన సముదాయాలు నిర్మిస్తామని తెలిపారు.
కార్మిక సంక్షేమం విషయంలో కార్మికమంత్రి వాసంశెట్టి సుభాష్ తో కలిసి తాము సమన్వయంగా పనిచేస్తున్నామని, యూనియన్ నేతలతో కూడా మాట్లాడి , వారి సూచనలు, సలహాలు కూడా తీసుకుంటున్నామని తెలిపారు. కార్మికుల మన్ననలు పొందేవిధంగా
భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం తాము కృషి చేస్తున్నామని ఆయన అన్నారు
తొలుత ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ గత ఎనిమిది దశాబ్దాలుగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం, వారి హక్కుల కోసం ఎఐటియుసి ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం కృషి చేస్తున్నదని తెలిపారు. వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు తగిన న్యాయం చేయడానికి యూనియన్ ప్రయత్నిస్తున్నదని, అందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ సీనియర్ నాయకులు పాలూరి లక్ష్మణరావు, నూతన అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో భవన నిర్మాణ రంగంలో సుమారు ఐదు వేల మంది కార్మికులు ఉన్నారని , వారి సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ద్వారా వివిధ పథకాలు అమలు చేయాలని కోరారు. బోర్డు చైర్మన్ పదవి తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన నాయకుడు, భవన నిర్మాణ కార్మికులతో అనుబంధం కలిగిన వ్యక్తికి రావడంతో తమకు న్యాయం జరుగుతుందన్న ఆశాభావం స్థానిక కార్మికుల్లో ఉన్నదని వారు గుర్తు చేశారు.
ఈ సందర్భంగా వలవల మల్లికార్జునరావు (బాబ్జీ) ను యూనియన్ నాయకులు శాలువా, పుష్పగుచ్ఛం, గజమాలతో ఘనంగా సన్మానించారు. కమిటీకి ఇటీవల ఎన్నికైన గౌరవాధ్యక్షుడు అంకం భాస్కరరావు , అధ్యక్షుడు పడాల శ్రీనివాస్, కార్యదర్శి పంతం రామకృష్ణ, కోశాధికారి మాదు శ్రీనివాస్ లను వలవల మల్లికార్జునరావు (బాబ్జీ) సత్కరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, యూనియన్ నాయకులు మెండెం జేమ్స్, బోడపాటి నాగేశ్వరరావు, అడపా సుబ్బారావు, కామిరెడ్డి సత్యనారాయణ, దేవా వెంకటేశ్వరరావు, రౌతు శ్రీనివాసరావు, తోట సత్యనారాయణ , దూలం ఆనంద్, కోడె సాయిబాలాజీ , పెరికల శివరామకృష్ణ, కాకర్ల రాంబాబు, సనమండ్ర విజయ్, కొచ్చర్ల ప్రసాద్, అత్తిలి బాబి, షేక్ బాషా, ఎర్ర వెంకటేశ్వరరావు, పల్లా బాలాజీ, పిల్లంగోళ్ళ కృష్ణ , పాలిశెట్టి సుబ్బారావు, శెట్టి సింహాచలం, నీలం కొండయ్య, సర్వశుద్ధి సూరిబాబు, చనపతి ఆమీన్ రాజు, మల్లిశెట్టి చంటి, గుణ్ణం శ్రీనివాస్, గుండుమోగుల జయరాజు, బాయి శెట్టి మాధవ, మాదు రమేష్, కర్రి నాగు, తోట మస్తాన్రావు, విప్పర్తి మురళి, దూలపల్లి ఆనంద్, బసవ సామ్యేలు, గాది బాలాజీ పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు న్యాయం -ఎమ్మెల్యే బొలిశెట్టి

విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ ను రూపొందించారని శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం మండలం నీలాద్రిపురంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర బడ్జెట్ గురించి ఆయన మాట్లాడారు. రైతుల అభివృద్దే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని అన్నారు. శాసన సభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ ప్రగతికి, ప్రజల సంక్షేమానికి భరోసా ఇచ్చిందని అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో వివిధ శాఖలకు జరిగిన కేటాయింపులను వివరించారు. ప్రధానంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏపి శాసనసభలో



3లక్షల, 32వేల, 205 కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. దీనిలో భాగంగానే శాఖల వారీగా చేసిన కేటాయింపులను ఆయన వివరించారు. 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తిచేయటం,తల్లికి వందనం తదితర అభివృద్ధి, సంక్షేమ పథకాలకు భారీగా నిధులు కేటాయించారన్నారు. పేదల సొంత ఇంటి కల నెరవేర్చేం దుకు బడ్జెట్లో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. విద్య, వైద్య రంగాలకు భారీగా నిధులు కేటాయించారన్నారు. మౌలిక వసతులు, ఉపాధి కల్పనకు ప్రత్యేక శ్రద్ధ వహించారని తెలిపారు. ఇవేమి పట్టని వైసిపి నాయకులు తప్పుడు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.అటువంటి విమర్శలను ప్రజలే తిప్పికొట్టాలని ఎమ్మెల్యే కోరారు. నిరంతరం ప్రజల మేలుకోరే కూటమి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా నిలబడాలన్నారు. కార్యక్రమంలో బిజెపి కన్వీనర్ ఈతకోట తాతాజీ, అడపా ప్రసాద్, పుల్లా బాబి, కొడవటి ఈశ్వర్, చాపల రమేష్, కట్టు బోయిన వెంకటలక్ష్మి, పాలూరి వెంకటేశ్వరరావు, వాడపల్లి సుబ్బరాజు, రామ్ లక్ష్మణ్, మద్దిపాటి ధర్మేంద్ర, పైబోయిన వెంకటరామయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు?

## వృద్ధుడి చికిత్స కోసం 15,000/- ఆర్థిక సహాయం అందించిన సలాం

కందుకూరు, కందుకూరులో అబ్దుల్ రెహ్మాన్,వయసు(80)అనే వృద్ధుడికి ఈమధ్య వయసు రీత్యా ఎముకలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడు. ఆయనకు దగ్గరగా ఎవరు లేరు, ఉన్నకొడుకు మతిస్థిమితం లేక ఉన్నాడు. ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ వారు ఒంగోలు హాస్పిటల్ లో చూపించగా కొన్ని రోజులు మందులు,ఇంజెక్షన్స్, డైలీ చికిత్స అవసరం అని డాక్టర్ సూచించారు. అయితే చికిత్స కోసం అవసరం అయ్యే ఆర్థిక పరిస్థితి లేని వృద్ధుడికి కందుకూరు పట్టణంలో మొబైల్ రంగంలో, సేవా రంగంలో, తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న, అడిగిన వెంటనే లేదు అనకుండా సహాయం అందించే స్నేహశీలి,మృదుస్వభావి కందుకూరు పట్టణ మొబైల్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ సలాం భాయ్ (స్టూడెంట్స్ మొబైల్ అధినేత), విషయం తెలుసుకొని నేనున్నాను అంటూ ముందుకు వచ్చి వృద్ధుడి చికిత్స కోసం 15000/- ఆర్థిక సహాయం ఫౌండేషన్ సెక్రటరీ షంషేర్ కి అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు సలాం గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వెంటనే వృద్ధుడి చికిత్సకి వినియోగిస్తాం అని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు

## రాష్ట్రీయ గోకుల్ మిషన్ వారి సౌజన్యంతో లేగాదూడల అందాల పోటీలు

వలేటివారిపాలెం లోని చిన్నపాలెం దగ్గర నిర్వహిస్తారని వలేటివారిపాలెం ప్రాంతీయ పశువైద్య శాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎంతటి చెన్నకేశవులు తెలిపారు. మండల పశువైద్య అధికారి డాక్టర్ సుధాకర్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న దూడల యజమానులకు బహుమతులు అందజేస్తారు. జిల్లా అధికారులు, నాయకులు, పశువైద్య సిబ్బంది పాల్గొనే ఈ కార్యక్రమానికి పశుపోషకులు, అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

# ఎస్సీ , ఎస్టీ గృహాల్లో సూర్య ఘర్ వెలుగులు

### -నూరు శాతం సబ్సిడీతో సోలార్ ప్యానల్స్ అమరిక

### -ఏప్రిల్ 13 వరకు గడువు

విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ వర్గాల గృహాలలో విద్యుత్ వెలుగులు నింపేందుకు పీఎం సూర్య ఘర్ యోజన పథకం కింద ఉచితంగా సోలార్ ప్యానల్స్ అమరికకు సంకల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.
ఎస్సీ ఎస్సీ వర్గాల గృహాలకు పీఎం సూర్య ఘర్ పథకం కింద నూరు శాతం సబ్సిడీతో అమలు చేస్తున్న సోలార్ ప్యానల్స్ అమరిక కార్యక్రమాన్ని సోమవారం జిల్లాలో మొట్టమొదటిగా తాడేపల్లిగూడెం మండలం నీలాద్రిపురంలో కలెక్టర్ నాగరాణి, శాసనసభ్యులు , ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని, దీనిలో భాగంగా పీఎం సూర్య ఘర్ యోజన పథకం ద్వారా మరొక సంక్షేమాన్ని నూరు శాతం సబ్సిడీతో అందించడానికి రాష్ట్రవ్యాప్తంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో మొట్టమొదటిగా నీలాద్రిపురం లో ప్రారంభించామన్నారు. మన ముఖ్యమంత్రికి సాంకేతికత అంటే చాలా ఇష్టమని, గ్రామంలో కూడా సాంకేతికను అందించే లక్ష్యంతో ఈ విధంగా సోలార్ ప్యానల్స్ ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు అందరికీ చేరవేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఒకటిన్నర సంవత్సరంగా జిల్లాలో ఉన్న కుటుంబాలకి సబ్సిడీపై సోలార్ ఎనర్జీని పియం సూర్య ఘర్ ద్వారా ప్రతి ఇంటికి సబ్సిడీతో ప్యానల్స్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నా అన్నారు. వారు వినియోగించుకున్న విద్యుత్ పోను గ్రిడ్ కు అందించిన మిగిలిన మొత్తాన్ని వారి ఖాతాలో వినియోగదారుని ఖాతాలో జమ చేస్తామన్నారు. ఈ మహత్తర కార్యక్రమంలో జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 5 వేల గృహాలకు మాత్రమే కనెక్షన్లను ఇచ్చామన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు నూరు శాతం సబ్సిడీపై ఈ ప్రాజెక్ట్ అమలులో భాగంగా పశ్చిమగోదావరి జిల్లాలో తొలి విడతలో సుమారు 22,855 ఎస్సీ ఎస్టీ




కుటుంబాలకు రూ.260.18 కోట్ల రూపాయలు విలువ కలిగిన 2 కిలో వాట్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ అమర్చడం జరుగుతుందని తెలిపారు. 60 వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్య ఘర్ ద్వారా సబ్సిడీ అందిస్తున్నదని, మిగిలిన మొత్తం ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తుందన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో 8,403 మంది ఎస్సీ, ఎస్టీ కుటుంబాల లబ్ధిదారులను గుర్తించామని వీరిలో తొలి విడతగా 3,273 కుటుంబాలకు సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మిగిలిన 6,546 కుటుంబాలకు దశలవారీగా ఈ పథకాన్ని అమలు చేస్తామన్నారు. శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయ నాయకులు ఎంత పని చేసినా అధికారులు దాన్ని అమలుకు చర్యలు తీసుకోవాల్సి ఉందని, నియోజకవర్గ అభివృద్ధికి కలెక్టర్ సహకారం ఎంతో విలువైనదని కొనియాడారు. పిఎం సూర్య ఘర్ పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు రూ.1.80 లక్షల విలువైన సోలార్ ప్యానల్స్ ను నూరు శాతం సబ్సిడీతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్నాయన్నారు. ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలు కరెంట్ ను కొనుక్కోకుండా సోలార్ ప్యానల్స్ ఉచితంగా అందించడంతో ఉచిత విద్యుత్తును పొందగలుగుతారన్నారు. మన ముఖ్యమంత్రికి ఎస్సీ, ఎస్టీ సోదరులు పట్ల ఉన్నటువంటి అభిమానాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సోదరులకు ఉన్నటువంటి విదేశీ అంబేద్కర్ విద్యను, ఎస్సీ,ఎస్టీ సబ్సిడీ లోన్స్ అందించకపోయిన నేడు కూటమి ప్రభుత్వం అందించడానికి చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందిలో ఉన్నప్పటికీ, మిమ్మల్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రి ఆలోచనతో ఒక్కొక్క లబ్ధిదారులకు రూ.1.20 ఖర్చుచేసి ఈ పథకాన్ని అమలు చేయడం అంటే సామాన్యమైన విషయం కాదన్నారు. బడ్జెట్ కేటాయింపుల్లో కూడా బడుగు బలహీన వర్గాల ప్రజలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ



అధికారి పులి ఉషారాణి, ఆర్డిఓ ఖతిబ్ కౌసర్ భానో, రాష్ట్ర టైలర్స్ కార్పొరేషన్ చైర్మన్ ఆకాశం స్వామి, తహసిల్దార్ రాజరాజేశ్వరి, సర్పంచ్ లక్ష్మణరావు, జడ్పిటిసి ఆంజనేయులు, ఎంపీపీ శేషులత, కూటమి నాయకులు ఈతకోట తాతాజీ, పాతూరి రాంప్రసాద్ చౌదరి, పసల కొండ, పాలూరు వెంకటేశ్వరరావు, కే రామారావు స్థానిక నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

